క్లుప్తంగా

27న విద్యుత్ సరఫరా నిలిపివేత

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలను కలిపే కేటీరోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనుల్లో భాగంగా శుక్ర వారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు లైన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పలాస ఈఆర్‌వో కార్యాలయం నుంచి ఈఈ జి.ప్రసాదరావు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పలాసలోని జీడిపిక్క బొమ్మ, అన్నపూర్ణ ఆశ్రమం, ఉదయపురం, ఫిష్‌మార్కెట్, రెడ్డికవీధి, ఉల్లాసపేట తదితర ప్రాంతాలకు సరఫరా నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు


కుంకుమ పూజల్లో మహిళలు

సంతబొమ్మాళి: దేవీనవరాత్రుల్లో భాగంగా నౌపడ పంచాయతీ సీతానగరంలో అమ్మవారికి బుధవారం కుంకుమపూజలు జరిగాయి. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.

పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు


మాట్లాడుతున్న ఆర్ఐ రాజశేఖరం

సంతబొమ్మాళి: దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సాయుధ దళం (ఏపీఎస్పీ) ఐదో బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఐ బి.రాజశేఖరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రజల కోసం అసువులుబాసిన వారు మాత్రమే అమరవీరులుగా నిలుస్తారన్నారు. అంతకుముందు అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశం, ప్రధాన ఉపాధ్యాయుడు కె.చైతన్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, చిన్నరావు, రాము, విజయలక్ష్మి, మురళీధరరాజు, మార్కండేయులు రోజా, సీఆర్‌పీ గిరి పాల్గొన్నారు.

కార్మికుల సమక్షంలో శ్రీకాంత్ జన్మదిన వేడుకలు


కార్మికుల సమక్షంలో కేక్‌కట్ చేస్తున్న దువ్వాడ శ్రీకాంత్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 17వవార్డు కౌన్సిలర్, కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు, అగ్రిగోల్డ్ బాధితుల జిల్లా కన్వీనర్ దువ్వాడ జీవితేశ్వరరావు జన్మదిన వేడుకలు కార్మికుల సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఆయన స్వగృహంలో జరిగిన వేడుకల్లో అభిమానులు, అనుచరులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూలబొకేలు అందించి శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు పిన్నింటి కాశీ, డొక్కరి రాజారావు, బదకల వెంకటరావు, కొత్త సత్యం, దుర్యోధన, బాబూరావు, శ్రీను, మోహన్, ఉమాపతి, భగవాన్, శర్మ, వినయ్, అప్పన్న, భాస్కర్, బాలకృష్ణ, వివిధ సంఘాలకు చెందిన కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

233 మందికి పాస్ పుస్తకాలు పంపిణీ


పాస్ పుస్తకాలను అందజేస్తున్న మోహనరావు

పలాస/కాశీబుగ్గ: లక్ష్మీపురం సచివాలయం పరిధిలోని గ్రామాలకు చెందిన భూయజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను బుధవారం నిర్వహించారు. లక్ష్మీపురం పంచాయతీకి సంబంధించి 219, కిష్టుపురం గ్రామానికి సంబంధించి 14 మందికి భూహక్కు పట్టాలను అందజేశారు. పలాస మండల ప్రభుత్వ విప్, లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యుడు గండు మోహనరావు సమక్షంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ రెవెన్యూ కార్యదర్శి ఎల్ఎల్‌నాయుడు పాల్గొన్నారు.

నేటి బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

- వైఎస్సార్‌సీపీ నాయకుల పిలుపు


ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నుంచి గురువారం ప్రారంభం కానున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర పిలుపునిచ్చారు. లొద్దపుట్టిలో సాయిరాజ్, ఈదుపురం, తులసిగాంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నరేంద్ర మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి, వారి హక్కులు కాపాడటం, అర్థవంతమైన సాధికార కార్యక్రమాలు అమలు చేయడంలో నిబద్ధతతో ప్రజలు మమేకం అయ్యేలా బస్సు యాత్ర ఉంటుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, సర్పంచ్ నర్తు వరప్రసాద్, ఇసురు తులసీరాం, బాలయ్య, నర్తు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, జేసీఎస్ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేసి సామాజిక సాధికరత బస్సు యాత్రను విజయవంతం చేయాలని తాడేపల్లి నుంచి వచ్చిన బస్సుయాత్ర పరిశీలకుడు వడ్రాణం రవి సుధాకర్ అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహ సారథులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం ఆయన బిర్లంగి, మశాఖపురం, పాయితారి, తేలుకుంచి గ్రామాల్లో మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్నారు. జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, జెట్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, నాయకులు రాంపత్ని చిట్టిబాబు, రంగాల జానీ, సర్పంచ్‌లు ఎన్.సారథి, భాస్కర్ పాడీ, బాకి లక్ష్మీనారాయణ ఉన్నారు.

కవిటి: బస్సు యాత్రను విజయవంతం చేద్దామని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, మండల జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్‌లు అన్నారు. కవిటి సచివాలయంలో సాధికారమిత్రలు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అలాగే సీహెచ్‌కపాసుకుద్ది సచివాలయంలో నేతలు కాయ భీమసేన్, పులకల శ్రీరాములు స్థానిక శ్రేణులతో సమావేశంలో మాట్లాడారు.

వజ్రపుకొత్తూరు రూరల్: ఇచ్ఛాపురంలో ప్రారంభం కానున్న సామాజిక న్యాయ బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 11 గంటలకు కాశీబుగ్గ టీకేఆర్ కల్యాణ మండపంలో పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం ఉంటుందని, అలాగే మధ్యాహ్నం రెండు గంటకు జరగబోయే బస్సు యాత్రలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

సోంపేట: బస్సు యాత్రను విజయవంతం చేయాలని మామిడిపల్లి సర్పంచ్ పాతిన శేషగిరి అన్నారు. శేషగిరి, ఎంపీటీసీ సభ్యుడు దున్న మాధవరావు గ్రామంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బస్సు యాత్రపై మాట్లాడారు.

సంక్షేమాన్ని జనంలోకి తీసుకెళ్లాలి

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సామాజిక సాధికారత బస్సు యాత్ర కవిటి మండల కోఆర్డినేటర్ రవికుమార్ అన్నారు. కవిటిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన 53 నెలల్లో అన్ని వర్గాలకు చేసిన న్యాయాన్ని తెలియజేయాలన్నారు. బస్సు యాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, నాయకులు వై.నీలయ్య, పీఎం తిలక్, పి.లక్ష్మణరావు, నీలాచలం, జయరావు, బర్ల నాగు, వై.అశోక్, ఎం.సీతారాం పాల్గొన్నారు.


టెక్కలి:పార్టీ నాయకులతో చర్చిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. బుధవారం టెక్కలిలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలంతా ఉదయం 10 గంటలకు కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని కోరారు. అలాగే నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న పల్లెనిద్ర కార్యక్రమంపై చర్చించారు. పార్టీ మండల అధ్యక్షులు బగాది హరి, నాయకులు నూక సత్యరాజ్, తమిరె ఫాల్గుణరావు, జీరు బాబూరావు, జేసీఎస్ ఇన్‌చార్జిలు శిగిలిపల్లి మోహన్, జడ్యాడ జయరాం, మోడి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో మాట్లాడుతున్న నర్తు నరేంద్ర


కవిటి: మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు


కవిటిలో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ సుధాకర్

పేదల సంక్షేమంతోనే రాష్ట్రాభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- నీలంపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


ప్రజలతో ముఖాముఖీలో మాట్లాడుతున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: పేదల సంక్షేమంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. నీలంపేట గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వానికి తేడా గమనించాలని గ్రామస్తులను కోరారు. అంతకుముందు గ్రామస్తులతో ముఖాముఖీ సమావేశం చేపట్టి మాట్లాడారు. కార్యక్రమంలో వాణి తండ్రి ఎస్.రాఘవరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, సర్పంచ్ పట్నాన శివ, మెట్టు వాసు, ఎస్.నారాయణరావు, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దనరావు, గూట్ల లక్ష్మణరావు, గురువెల్లి కేశవరావు, సనపల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు చెంచులు, పూజారి సత్యం, సింగూరు వాసు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెద్దవలస నాగభూషణరావు, సోషల్ మీడియా కన్వీనరు సింగూరు నారాయణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, ఎ.సురేష్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ కోనేరు పరిశీలన


మాట్లాడుతున్న జీవితేశ్వరరావు, సభ్యులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ కోనేరు పార్క్‌ను అభివృద్ధి చేయాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు కోరారు. వాకర్స్ క్లబ్ సభ్యులతో కలిసి కోనేరును బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కోవిడ్‌కు ముందు వరకు పార్కులో వాకింగ్ కోసం అధికమంది వచ్చేవారన్నారు. వారి అందరి భాగస్వామ్యంతో వాకర్స్ క్లబ్ ఏర్పాటుచేసి సభ్యుల సొంత నిధులతో పార్కును అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. దీనిలో భాగంగా సిమెంట్, గ్రానైట్ బెంచీలు ఏర్పాటు చేయడంతో పాటు చుట్టూ ఔషధ మొక్కలు నాటామన్నారు. దీన్ని గమనించిన గత పాలకమండలి మున్సిపాలిటీ సాధారణ నిధులతో పార్కులో విద్యుత్ సౌకర్యం కల్పించారని చెప్పారు. వృద్ధులు నడిచేందుకు ప్రత్యేక గడ్డి రహదారి ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు చొరవ చూపి పార్కును అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. వాకర్స్‌క్లబ్ కార్యదర్శి రాజేంద్రపండిట్, కోశాధికారి బల్ల చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు సత్యానందం ఉన్నారు.

నేత్రపర్వంగా దుర్గామాత నిమజ్జనోత్సవం


కవిటిలో దుర్గామాత విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

కవిటి: రాజపురం, కవిటి బస్టాండ్‌లలో నవరాత్రి ఉత్సవాలలో వైభవంగా పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనోత్సవ యాత్ర ఊరేగింపు బుధవారం నేత్రపర్వంగా జరిగింది. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో పూజా కమిటీ సభ్యులు విగ్రహాలను ట్రాక్టర్లపై ఊరేగించారు. యువకులు బాణ సంచాకాలుస్తూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. విగ్రహాల్ని సమీపంలోని హత్తుబడి చెరువు, కవిటి సముద్రతీరప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కవిటి కనకదుర్గాలయం, కవిటి పంచాయతీ కార్యాలయం సమీపంలోని కాళీమాత ఆలయాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం, ధర్మపురం, కొళిగాం, బూర్జపాడు, తేలుకుంచి గ్రామాల్లో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా బుధవారం దుర్గాదేవి, సరస్వతీ మూర్తి విగ్రహాలను ఊరేగింపుగా మేళతాళాలు నడుమ, బాణసంచా కాల్పుల నడుమ ఊరేగింపుగా తీసుకొని వెళ్లి బాహుదానదిలో నిమజ్జనం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న భూహక్కు పత్రాల పంపిణీ


రైతులకు భూహక్కు పత్రాలను అందజేస్తున్న నాయకులు

మందస: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురంలో జగనన్న భూహక్కు పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికిందన్నారు. అన్నదాత సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభ్యున్నతి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుసిరి తాతయ్య, పార్టీ నాయకులు పొందూరు మన్మథరావు, వల్లభ చంద్రశేఖరం, లోళ్ల జగన్నాథరావు, సచివాలయం సిబ్బంది భవానీ, దివ్య, వలంటీరు గుసిరి జీవన్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారణ


మాలధారణ చేసిన స్వాములు

పలాస/కాశీబుగ్గ: బ్రాహ్మణతరాలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద బుధవారం 45 మంది మాలధారణ చేశారు. గురుస్వామి చంద్రశేఖరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పైల వెంకటరావు ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

నందిగాం:తమతో పాటు చదివి ఇప్పుడు భర్తను కోల్పోయి ఇబ్బందులు పడుతున్న విద్యార్థినికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. నందిగాం ఉన్నత పాఠశాలలో 1996–97 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తుంగాన రవణమ్మ భర్తను కోల్పోయింది. కుమార్తె చదువు కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు మాదిన జయంతిరావు, సనపల గోపాలరావు, జీఙగ షణ్ముఖరావు, టి.రాంబాబు 25 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని రవణమ్మకు నందిగాంలో బుధవారం అందజేసి అండగా నిలిచారు.

భవన నిర్మాణాలకు ఆర్థిక సాయం


సాయాన్ని అందజేస్తున్న కడియాల ప్రకాష్

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామసచివాలయాలకు అనుబంధంగా నిర్మిస్తున్న భవనాలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయించుకోవాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుందని కవిటి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్ అన్నారు. సహలాలపుట్టుగ సచివాలయంలో ఈ మేరకు గ్రామపెద్దలకు తనవంతుగా రూ.25 వేల సాయాన్ని బుధవారం అందించారు. సహలాలపుట్టుగలో నిర్మాణంలో ఉన్న గ్రామసచివాలయం, ఆర్బీకే భవనాలకు ప్రభుత్వస్థలం లేని కారణంగా ప్రైవేట్ వ్యక్తుల వద్ద స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇందుకుగాను గ్రామస్తులు కడియాల ప్రకాష్‌ని తమవంతుసాయం చేయాలని అభ్యర్థించిన నేపథ్యంలో వారికి తనసాయాన్ని అందజేశారు. ప్రకాష్ ఆర్థికసాయంపై స్థానిక నేతలు జి.రవిప్రధాన్, బడ్డాయి మురళి, దట్టి అజయ్ అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పీఎంతిలక్, వైఎస్సార్‌సీపీ మండలయాత్‌కన్వీనర్ ఎన్ని అశోక్ పాల్గొన్నారు.

ప్రజలకు వరం..జగనన్న ఆరోగ్య సురక్ష

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం లాంటిదని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. వైద్య శిబిరాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బుధవారం వైద్య శిబిరాలను నిర్వహించగా.. ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.


వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పోషకాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న తహసీల్దార్ అప్పలస్వామి, సర్పంచ్ సుశీల


మందస:దున్నవూరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మందస వైద్యాధికారి డాక్టర్ శైలజ


టెక్కలి: సీతాపురంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది


సోంపేట: తాళభద్రలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు


కవిటి: కుసుంపురంలో పోషణకిట్లు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు


కోటబొమ్మాళి: లఖందిడ్డిలో పాల్గొన్న కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


కోటబొమ్మాళి: లఖందిడ్డి వైద్య శిబిరంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి


నందిగాంలో డాక్టర్‌తో మాట్లాడుతున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్